సూర్య
నేటి దినపత్రిక
18వ వసంతంలోకి
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు



# హెూంమంత్రిని కలిసిన టిడ్కో చైర్మన్ వేములపాటి



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** హెూంమంత్రి వంగలపూడి అనితను ఏపీ టిడ్కో చైర్మన్ వేములపాటి అజయ్ కుమార్, ఏపీ టిడ్కో ఎండీ సునీల్ కుమార్‌లు మంత్రి క్యాంప్ కార్యాలయంలో సమావేశమయ్యారు. 40 వేలకు మించి నివాసముండే టిడ్కో గృహాల సమీపంలో పోలీస్ స్టేషన్లు ఏర్పాటు చేయాలని హెూంమంత్రికి వినతి పత్రం సమర్పించారు. 10 వేల మంది నివసించే టిడ్కో గృహాల పరిధిలో పోలీస్ అవుట్ పోస్టులు పెట్టాలని కోరారు. అసాంఘిక కార్యకలాపాలకు ఆస్కారం లేకుండా.. అన్ని ఎన్టీఆర్ కాలనీలలో సీసీ టీవీలను ఏర్పాటు చేసి నిఘా వ్యవస్థను పటిష్టం చేయాలని విజ్ఞప్తి చేశారు. సానుకూలంగా స్పందించిన హెూంమంత్రి అభ్యర్థనలను పరిగణలోకి తీసుకుని పరిశీలించి సత్వరమే తదనుగుణంగా చర్యలు తీసుకుంటామన్నారు.

- కష్టకాలంలో కానరాని నాయకులు
- మునుగుతున్న కొంపల.. పాపం మూటగట్టుకుంటుందెవరు ?
- ఇంకెన్నాళ్లు.. ఈ దుస్థితి !
- 15 ఏళ్లుగా ఇదే పరిస్థితి..





## గుండె భారమెక్కుతున్న
# గమ్మళ్లపాలెం!



**జలదంకి, మేజర్‌న్యూస్ :**

జలదంకి పంచాయతీలోని గమ్మల్లపాలెం ప్రజల ఘోష ఎవరికి పట్టడం లేదు. ఇక్కడ ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు అంతా.. ఇంతా కాదు. ఎన్నో హామీలిచ్చి గ్రామస్తులుచే ఓట్లు వేయించు కుంటున్న ఇరు పార్టీల నాయకులు.. ఇలాంటి సంక్షోభ సమయంలో నిష్క్రియంగా ఎందుకు ఉంటున్నారు. తమ పదవులు, హెూదాలు, సౌకర్యాలు మాత్రమే కాకుండా ప్రజలకు సేవ చేయటం కూడా వారి బాధ్యత కాదా.. ఇలాంటి ప్రశ్నలన్నీ కూడా గ్రామస్తుల మన సుల్లో కలుగుతున్నాయి. నిద్ర లేచిన కాడ నుంచి గమల్లపాలెం గ్రామం నుంచి ప్రతి చిన్న పనికి జలదంకి గ్రామానికి నిత్యం ప్రయాణం సాగించా లంటే నరకప్రాయంగా ఉంది. ఇదంతా ఒక ఎత్తు అయితే.. చిన్నపాటి చినుకు పడిన గ్రామ మంతా కూడా చెరువును తలపిస్తూ ఇళ్లల్లోకి నీరు చేరి మహిళలు, చిన్నారులు అడుగు కింద పెట్టాలం టేనే విష సర్పాలతో యుద్ధం చేయాల్సి వస్తుంది. గ్రామానికి రోడ్డు కోసం గమల్ల పాలెం గ్రామం నుంచి కావలి ఆర్డీఓ కార్యాలయం వరకు పాదయాత్ర చేసిన రోజులు ఉన్నాయి. ప్రజలకు సహజ అభివృద్ధికి అతి ముఖ్యమైన కనీస అవసరాలలో భాగమైన రవాణా వ్యవస్థ ఎంతో.. దాని పట్ల రాజకీయ నాయకులు, ప్రభుత్వ అధికారులు నిర్లక్ష్య వైఖరి స్పష్టంగా ఆ గ్రామంపై కొట్టొచ్చి నట్లు కనిపిస్తుంది. అసలు ఆ గ్రామస్తుల కోసం పని చేయటానికి నిజమైన నాయ కుడు ఉన్నాడా.. లేడా.. అనే విమర్శలు వినిపిస్తున్నాయి. రాజకీయ నాయకులు నిజమైన లక్ష్యం ప్రజలు కష్టాలు తీర్చడమా.. లేదా కేవలం రాజకీయ లాభాల కోసం ఆ గ్రామస్తులను ఉపయోగించు కోవటమా.. అని గ్రామస్తుల మనసుల్లో ఆలోచనలు రేకెత్తుతున్నాయి. ప్రజల అవసరాలను అర్థం చేసుకొని వారికి ఆదర్శంగా ఉండాల్సిన నాయకులు తమ బాధ్యతలను మరిచి పోతున్నారు. వారికి ఇటు వంటి సమయంలో కనీస వసతులను కూడా పొందటంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మూడు రోజుల నుంచి నీరు కూడా లేక అవస్థలు పడుతు న్నారు. ఎన్ని ప్రభుత్వాలు మారినా.. మా గ్రామ పరిస్థితి మారడం లేదని ఆ గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ గ్రామస్తుల ఇబ్బందులు తీర్చే నాయకుడు ఎప్పుడొస్తారో వేచి చూడాలి· మరి..

## ‘బాల్య వివాహాల ముక్తిభారత్’లో
# భాగస్వాములు కావాలి

**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :**





సమాజంలో బాల్య వివాహాలను అరికట్టేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టిన ‘బాల్య వివాహాల ముక్తి భారత్’ కార్యక్రమంలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని ఐసీడీఎస్ పీడీ హేనాసుజన్ పిలుపునిచ్చారు. బుధవారం ఉదయం న్యూఢిల్లీలోని విజ్ఞాన భవన్‌లో కేంద్ర మహిళా, శిశుసంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాల్య వివాహాల ముక్తిభారత్ ప్రచార ప్రారంభ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో వర్చువల్‌గా ఆయా జిల్లాల నుంచి అధికారులు, విద్యార్థినులు పాల్గొన్నారు. తొలుత కేంద్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి అన్నపూర్ణదేవి, సహాయ మంత్రి సావిత్రి ఠాకూర్ బాల్య వివాహాలను అరికట్టేందుకు, బాలికా విద్య ప్రోత్సాహానికి కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను వివరించారు. బాల్య వివాహాల అనర్థాలపై రూపొందించిన షార్ట్ ఫిల్మ్‌లు ప్రతి ఒక్కరిని ఆలోచింపజేసే విధంగా ఉన్నాయి. నెల్లూరు

## వెహికల్ అండర్ పాస్
# ఏర్పాటు చేయాలి



2లో..

# ఖాళీ స్థలాల యజమానులకు నోటీసులు ఇవ్వండి






## ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ చైతన్య

**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నగర వ్యాప్తంగా నిర్వహణలో లేని ఖాళీ స్థలాలను గుర్తించి వాటి యజమానులకు నోటీసులు జారీ చేయాలని నగరపాలక సంస్థ ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ చైతన్య ఆదేశిం చారు. పారిశుద్ధ్య పనుల పర్యవేక్షణలో భాగంగా స్థానిక హరనాథ పురంలోని 4 వీధులలో డాక్టర్ బుధవారం పర్య టించారు. నిర్వహణలో లేని స్థలాలలో వర్షపు నీరు చేరి దోమలు విపరీతంగా పెరిగేందుకు ఆస్కారం ఉందని ఆరోగ్య అధికారి తెలిపారు. దోమల నియంత్రణకు అవసరమైన అన్ని చర్య లను తీసుకోవాలని, పిచ్చి మొక్కలు తొలగించా లని ఆదేశించారు. డ్రైను కాలవల పూడిగతీతకు అడ్డుగా ఉన్న వాటిని తొలగించి పారుదల సజావుగా జరిగేలా పనులు చేపట్టాలని కోరారు. కొన్ని డ్రైను కాలువలకు మరమ్మతులు చేయా ల్సిన అవసరం ఉందని ఇంజనీరింగ్ విభాగం వారికి సూచించారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ అశోక్, నగరపాలక వివిధ విభాగాల అధికారులు, సచివాలయ కార్య దర్శులు పాల్గొన్నారు.

# ప్రత్యేక క్లస్టర్లు ఏర్పాటు చేయాలి

## ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి విన్నపం
## ఎంపీ వేమిరెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన చేనేతలు

**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** నెల్లూరు జిల్లా కోవూరు నియోజకవర్గంలోని పాటూరు గ్రామంలో స్మాల్ క్లస్టర్ డెవలప్మెంట్ ప్రోగ్రాం ఎస్సీడీపీలో ప్రత్యేక క్లస్టర్ ఏర్పాటు చేయాలని నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కేంద్ర జౌళి శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్‌కు విన్నవించి వినత పత్రం అందజే శారు. చేనేతల పట్ల వేమిరెడ్డి చూపిస్తున్న ఆదరణ అభినందనీయమని, ఆయనకు చేనేతల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కృతజ్ఞతలు తెలిపిన వారిలో అఖిల భారత పద్మశాలి సంఘ చేనేత విభాగ జాతీయ అధ్యక్షులు, శాసన మండలి మాజీ సభ్యులు బుదాటి రాధయ్య, అఖిల భార త పద్మశాలి సంఘం శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా అధ్యక్షులు బుధవర పు బాలాజీ, జిల్లా గౌరవ అధ్యక్షులు నందం అశ్వద్ధామ, అఖిల భారత కేంద్ర కమిటీ సభ్యులు రామనాథం, రాజశేఖర్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సోమాగోపాల్, అదేవిధంగా జిల్లా నేతలు జిల్లా కార్యదర్శి మార్కాపురం లక్ష్మీ నారాయణ, జిల్లా ఉపాధ్యక్షులు జొన్నాదుల వేణుగోపాలయ్య, జిల్లా ఉపాధ్య క్షులు చింతగింజలు సుబ్రహ్మణ్యం, జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాసులు, జిల్లా కమిటీ సభ్యులు ఐక్య నాగేశ్వరరావు, అల్లూరు పద్మశాలి సంఘం ప్రతినిధు



లు అవ్వరు రామచంద్రయ్య, మేడ మాధవ్, కవర్తపు ప్రసాద్, కోవూరు నియోజకవర్గం పద్మశాలి సంఘ ప్రతినిధులు చింతలపూడి పెంచలయ్య, గుత్తికొండ వెంకయ్య, చేనేతల తరఫున వేమిరెడ్డికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. మంగళవారం ఢిల్లీలోని కేంద్ర మంత్రి గిరిరాజ్ సింగ్ చాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలిసిన సందర్భంగా చేనేతల సమస్యలపై వినతి పత్రం సమర్పించి చేనేతల కష్టసుఖాలను మంత్రి దృష్టికి తీసుకు వచ్చినందుకు ప్రత్యేకంగా చేనేతలు రుణపడి ఉంటారని నేతలు తెలిపారు.

# మత్స్యకారులను రక్షించిన అదాని కృష్ణపట్నం పోర్టు ప్రైవేట్ లిమిటెడ్

## వైద్య సేవలు, మౌలిక సదుపాయాలు కల్పన

**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** సముద్రంలోకి వేటకు వెళ్లిన బోగోలు మండలం తాటి చెట్ల పాలెం గ్రామానికి చెందిన మత్స్య కారులు తుఫాను ప్రభావంతో దిక్కుతోచని స్థితిలో ఉండగా రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు అతని కృష్ణపట్నం పోర్టు ప్రైవేట్ లిమిటెడ్ వారిని రక్షించింది. సుమారు 12 గంటల పాటు రెస్క్యూ ఆపరేషన్ చేసి వారి ప్రాణాలు కాపాడింది. దీనికి సంబంధించిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. పై గ్రామానికి చెందిన రమేష్, చిట్టిబాబు, తిరుపతి, శివాజీ ,వెంకటరమణ, తిరుపతి, హరిబాబు, ఏడుకొండ లు, ఆరందయ్య జీవనం కోసం చేపల వేటకు వెళ్లారు. బంగాళాఖాతంలో ఏర్పడ్డ వాయుగుం డం వలన చేపలు వేటకు అంతరాయం కలిగి వాతావరణం ప్రతికూలంగా ఉండడంతో ఇబ్బం దులు పడ్డారు. చేపల వేట సాగిస్తుండగా హఠా త్తుగా మొన పాలెం వద్ద ఇంజన్ బోటుగేర్ బాక్స్ మరమ్మతులకు గురైంది ఈ విషయాన్ని. తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్ తెలుసు కోవడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు మత్స్యకారులను రక్షించాలని ఆదాని కృష్ణపట్నం పోర్టు ప్రైవేట్ లిమిటెడ్ యాజమా న్యానికి సూచించారు. సామాజిక సేవలో భాగంగా చెప్పిన వెంటనే పోర్ట్ యాజమాన్యం స్పందించింది . దీంతో 12 గంటల పాటు రిస్కూ ఆపరేషన్ చేసి 9 మంది జాలర్ల ప్రాణాలు కాపాడింది. ప్రాణాలతో ఉంటామా లేదా ఉన్న మత్స్యకారులను కాపాడి ఒడ్డుకు చేర్చింది. డిజి షిప్పింగ్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం,హెూం వ్యవహా రాల మంత్రిత్వ శాఖ ఆదేశాలతో తిరుపతి జిల్లా కలెక్టర్ చర్యలు చేపట్టారు. ఆదాని మెరైన్ బృందం, అత్యాధునిక టగ్ బోట్ డాల్ 36తో మత్స్యకారుల పడవ ను గుర్తించడం జరిగింది. డిజి షిప్పింగ్ అనుమతి ఇచ్చినప్పుడు కమాండర్ కెప్టెన్ బిభు సాహూ, పైలట్ కెప్టెన్ పుష్పేంద్ర, సెక్యూరిటీ హెడ్ మేజర్ వెంక టేష్ భాస్కర్ టగ్ మాస్టర్ ఎం ఆర్ బ్రిజేష్ సిబ్బందితో కలిసి ఈ ఆపరేషన్ విజయవంతంగా చేశా రు. 12 గంటల పాటు రెస్క్యూ ఆపరేషన్ చేసిన బృందాన్ని పోర్ట్ యాజమాన్యం ప్రశంసించింది.



రెస్క్యూ ఆపరేషన్‌ను హెడ్ మెరైన్ కెప్టెన్ రజత్ గార్గ్ సమన్వయంగా నడిచారు.సి ఓఓ రాజన్ బాబు రెస్క్యూ ఆపరేషన్ బృందానికి ధన్యవాదాలు తెలిపారు. అదాని కృష్ణపట్నం పోర్ట్ ప్రైవేట్ లిమిటెడ్ వైద్య బృందం మత్స్యకారులకు వైద్య సేవలు,మత్స్యకారులకు మౌలిక సదుపాయాలు కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా మత్స్యకారులు రాష్ట్ర ప్రభుత్వానికి, కృష్ణపట్నం పోర్టు అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

## 'బాల్య వివాహాల ముక్తిభారత్'లో భాగస్వాములు కావాలి

*(మొదటి పేజీ తరువాయి)*

కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాం గణం నుంచి జిల్లాస్థాయి అధికారులు, విద్యార్థి నులు ఈ కార్యక్రమంలో వర్చువల్‌గా పాల్గొ న్నారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ పీడీ హేనా సుజన్ మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాలు బాల్య వివాహాలను అరికట్టేందుకు ప్రత్యేక ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు చెప్పారు. గ్రామస్థాయిలో బాల్య వివాహాలను అడ్డుకోవడం, ప్రజలకు అవగాహన కల్పించడం, బాల్య వివాహాల వలన కలిగే దుష్పరిణామాలు, బాల్య వివాహాల నిరోధక చట్టం అతిక్రమిస్తే అమలు చేయనున్న శిక్షలు మొదలైన అంశాలపై ముమ్మరంగా ప్రచారం చేయనున్నట్లు, ఈ కార్యక్రమాల్లో స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు భాగస్వామ్యం కావాలని ఆమె పిలుపునిచ్చారు. అనంతరం బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో డీఆర్వో ఉదయ భాస్కర్ రావు, బాలల సంరక్షణ అధికారి సురేష్, సోషల్ వెల్ఫేర్ డీడీ డ(శ్రీనివాసులు, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి సుబ్బారెడ్డి, డీఆర్‌డీఏ పీడీ నాగరాజకుమారి, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ ఉమామహేశ్వరి, సీజేడబ్ల్యూ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి శ్రీనివాసులు, మహిళా పోలీసుస్టేషన్ సీఐ కృష్ణారెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి కుమార్ రాజా, విద్యార్థినులు, ఐసీడీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

# వెహికల్ అండర్ పాస్ ఏర్పాటు చేయాలి

## ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోండి
## కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీకి ఎంపీ వేమిరెడ్డి వినతి



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్ న్యూస్ :** నెల్లూరు జిల్లా కొడవలూరు మండలం లోని చంద్రశేఖరపురం జంక్షన్ వద్ద జాతీయ రహదారి-16పై వెహికల్ అండర్ పాస్ ఏర్పాటు చేయాలని నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని కోరారు. బుధవారం కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీని ఆయన కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందించారు. ముందుగా నితిన్ గడ్కరీని ఎంపీ వేమిరెడ్డి శాలువాతో సత్క రించారు. అనంతరం నెల్లూరు జిల్లాలో జాతీయ రహదారులపై చేపట్టా ల్సిన అభివృద్ధి అంశాలను ఆయనతో చర్చించారు. చంద్రశేఖరపురం జంక్షన్ వద్ద జాతీయ రహదారిపై ఎలాంటి అండర్ పాస్ లేకపోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయని ఎంపీ వేమిరెడ్డి.. కేంద్ర మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. సమీప గ్రామాలైన సంజీవ నగర్, పెయ్యలపాలెం, ఊచ గుంటపాలెం, చౌటపాలెం, తడకలూరు, దగదర్తి తదితర గ్రామాల ప్రజ లు పలువురు మరణించగా, మరికొందరు తీవ్ర గాయాలపాలయ్యారని వివరించారు. చంద్రశేఖరపురం జంక్షన్ వద్ద వెహికల్ అండర్ పాస్‌ను మంజూరు చేసి ప్రజల అవస్థలు తొలగించాలని విజ్ఞప్తి చేశారు.

## డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్
# విందులో ఎంపీ వేమిరెడ్డి



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :**

ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఏర్పాటు చేసిన విందులో నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి పాల్గొ న్నారు. తెలుగు రాష్ట్రాల ఎంపీలకు పవన్ కళ్యాణ్ బుధవారం రాత్రి ఢిల్లీలో ప్రత్యేక డిన్నర్ ఏర్పాటు చేశారు. ఈ విందులో పవన్ కళ్యాణ్ ఆహ్వానం మేరకు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్‌తో ఎంపీ ప్రత్యేకం గా మాట్లాడారు.

# అనారోగ్యంతో బాధపడుతున్న కుటుంబానికి ఆర్థికసాయం

**జలదంకి, మేజర్‌న్యూస్ :** జలదంకి గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న తేరు కోటమ్మ కుటుంబానికి జలదంకి మండలానికి చెందిన విలేఖరు అరవింద్ కోరిక మేరకు వింజమూరు గ్రామానికి చెందిన విలేఖరు పకీరయ్య తన దాతృత్వాన్ని చాటుకొని ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అనారోగ్యంతో బాధపడుతూ ఇల్లు గడవని స్థితిలో ఓ కుటుంబం బాధపడుతుంది అన్న విషయం తన స్నేహితుడు ఫోన్ కాల్ ద్వారా తెలుసుకుని నా వంతుగా 6వేలు విలువచేసే నిత్యవసర సరుకులు అందజేయడం జరిగిందన్నారు. అంతేకాకుండా ఆ నిరుపేద కుటుంబానికి చెందిన తల్లి కోటమ్మ కిడ్నీ సంబంధిత వ్యాధితో, ఆమె కూతురు రమ్య మూర్చ వ్యాధి గురవటంతో ఇద్దరు చిన్నారులుకు ఆలనా, పాలనా కరువైందని కుటుంబ పోషణ, తల్లి వైద్య ఖర్చులకు చేతిలో చిల్లి గవ్వలేక సతమతమవుతూ అప్పన్న హస్తం కోసం ఎదురుచూస్తున్నారని ఈ విషయం తెలుసుకున్న ప్రతి ఒక్కరూ మానవతా దృక్పథంతో ముందుకు వచ్చి ఆ కుటుంబాన్ని, చిన్నారులను ఆదుకోవాలని వేడుకున్నారు. కార్యక్రమంలో సింగమనేని అరవింద్, బ్రహ్మారెడ్డి, జానీ తదితరులు పాల్గొన్నారు.



# కుష్టు వ్యాధి పై సమీక్ష



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** కుష్టు వ్యాధిపై సమీక్ష సమావేశం డాక్టర్ ఎస్‌కె ఖాదరవల్లి జిల్లా కుష్టు ఎయిడ్స్ అండ్ టీబి అధికారి కుష్టు వ్యాధిపై సమీక్ష సమావేశాన్ని బుధవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖలో నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఖాదర్ వల్లి మాట్లాడుతూ.. నవంబర్‌లో జరిగినటువంటి పురోగతిని గురించి తెలుసుకున్నారు. అందులో డీపీఎం కోసం అందరూ ప్రతి నెల పీహెచ్ లలో డిపిఎంఆర్ క్యాంపును జరిగేటట్లు చూడాలని ఆదేశించారు. అంగవైకల్యం ఉన్న కేసులను శాస్త్ర చికిత్సలకు ఎలిజిబిలిటీ ఉన్నట్లయితే వాటిని డిఫ్ఐటికి పంపాలని తెలియజేశారు. డిపిఎంఓలు వారి పరిధిలో ఉన్నటువంటి జీరో పిఆర్ వున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను విధిగా సందర్శించి అందులో కొత్త కేసులు కనుగొనుటకు ప్రణాళికను సిద్ధం చేయాలని సూచించారు. కొత్త కేసులు గుర్తించిన వెంటనే నిక్షిప్త్ విభాగంలో నమోదు పరచాలని సూచించారు. ఫోకల్ లెప్రసీ సర్వేని నిర్వహించాలని తెలిపారు. డిపిఎంలు వారి యొక్క టూర్ డైరీను, మంత్లీ రిపోర్ట్‌ను న్యూ కేసు లిస్టు ఆర్‌ఎఫ్‌టి లిస్టు విధిగా ఆఫీసు యందు సంబంధిత కాలములో సమర్పించాలని ఆదేశించారు. అంతేగాక తమ పరిధిలో ఉన్నటువంటి పారిశ్రామిక వాడలను మురికివాడలను గుర్తించి కొత్త కేసులు కనుగొనడానికి ప్రణాళికను సిద్ధం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఫిజియోథెరపిస్టు నరసింహులు అంగవైకల్యం కలిగిన వ్యాధిగ్రస్తులకు చేతి కర్రలు వాకర్సు అవసరమైన వ్యాధిగ్రస్తులను గుర్తిస్తే ఆ లిస్టు ఆఫీసు నందు సమర్పించిన వారికి ఆ పరికరాలు అందజేయడం జరుగుతుందని, ఎంసీఆర్ చెప్పులు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీటర్ పాల్, నారాయణ సిబ్బంది జాతీయ కుష్టు నివారణ శాఖకు సంబంధించిన సిబ్బంది పాల్గొన్నారు.

# జోరుగా హుషారుగా టీడీపీ సభ్యత్వ నమోదు

- మంత్రి ఆనం ఆదేశాలతో ముమ్మరంగా కార్యక్రమం
- రాష్ట్రంలో తొలి 10స్థానాల్లో ఆత్మకూరు
- నియోజకవర్గంలో పోటాపోటీగా మండలాలు

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు నియోజకవర్గంలో తెలుగుదేశం సభ్యత్వ నమోదు కార్యక్రమం అత్యంత జోరుగా సాగుతోంది. ఈనియోజకవర్గానికి ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహిస్తున్న రాష్ట్ర దేవాదాయశాఖామంత్రి ఆనం రామనారాయణరెడ్డి మండలాల వారీగా సమీక్షాసమావేశాలు నిర్వహించి తెలుగుదేశం సభ్యత్వనమోదును లక్ష్యంకన్నా అధికంగా చేయాలని సూచించడంతో నియోజకవర్గంలోని ఆత్మకూరు అర్బన్, ఆత్మకూరు రూరల్, మర్రిపాడు, ఏఎస్‌పేట, అనంతసాగరం, చేజర్ల, సంగం మండలాల్లో రాష్ట్ర, నియోజకవర్గ, పట్టణ, మండ, గ్రామస్థాయి నాయకులు రెట్టింపు ఉత్సాహంతో ఊరూవాడా పర్యటిస్తూ ఆన్‌లైన్‌ద్వారా ఓటర్లను టిడిపి సభ్యులుగా చేర్పుతున్నారు. అత్యధికంగా అందరూ స్వచ్ఛందంగా టిడిపి సభ్యత్వం పొందుతున్నారు. ముఖ్యమంత్రి, టిడిపి జాతీయఅధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు, రాష్ట్ర మంత్రి, పార్టీ జాతీయ ప్రధానకార్యదర్శి నారా లోకేష్‌బాబుల ఆదేశాలు, ఇక్కడ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అభివృద్ధి ప్రదాతగా పేరుగాంచి ఉండడంతో నాయకులు ఉత్సాహంగా తెలుగుదేశం సభ్యత్వాలు నమోదు చేయిస్తున్నారు. నియోజకవర్గంలో మొత్తం ఓటర్లు 2లక్షలా 16వేల మందికాగా 55.5శాతం మందిని టిడిపి సభ్యులుగా చేర్పాలన్నది పార్టీ అధిష్ఠాన లక్ష్యమని, ఇప్పటికే ఆత్మకూరులో 75వేలకు పైగా సభ్యత్వాలు





నమోదయ్యాయని చెబుతున్నారు. ఇప్పటివరకు చూస్తే రాష్ట్రంలో టిడిపి సభ్యత్వంలో తొలిపది స్థానాల్లో ఆత్మకూరు నిలిచింది. మొదటి స్థానం రాజంపేట, రెండవస్థానం కుప్పం, మూడవస్థానం కళ్యాణదుర్గం, నాలుగవ స్థానం పాలకొల్లుకాగా ఐదవస్థానంలో ఆత్మకూరు నియోజకవర్గం నిలిచిందని ఆపార్టీ వర్గాలద్వారా తెలిసింది. ఆత్మకూరు నియోజకవర్గంలో ఇప్పటివరకు మర్రిపాడు మండలం ప్రథమస్థానంలో ఆత్మకూరు రూరల్‌మండలం ద్వితీయస్థానంలో ఉండగా మిగతా ఐదుమండలాలు, ఒక మున్సిపాలిటీలో నాయకులు టిడిపి సభ్యత్వనమోదులో పోటాపోటీగా చేయిస్తున్నారని, నియోజకవర్గ లక్ష్యాన్ని అధిగమించాలనే పట్టుదలగా సాగిస్తున్నారు. ఆత్మకూరు పట్టణంలో తెలుగుదేశం పట్టణ అధ్యక్షుడు తుమ్మల చంద్రారెడ్డి, ఇతర నాయకులు పిడికిటి వెంకటేశ్వర్లునాయుడు, ఇందూరు వెంకటరమణారెడ్డి, గొట్టిగుండాల బుజ్జిరెడ్డి, చల్లా రవికుమార్‌రెడ్డి, తదితరులు, ఆయా వార్డుల టీడీపీ కౌన్సిలర్లు, టిడిపి నాయకులు ముమ్మరంగా సభ్యత్వనమోదు కార్యక్రమం నిర్వహిస్తున్నారు. రాష్ట్ర తెలుగుమహిళ కార్యదర్శి పులిమి శైలజారెడ్డి, రాష్ట్ర తెలుగుదేశం కార్యదర్శి దావా పెంచలరావు, నియోజకవర్గ టిడిపి నాయకులు తాళ్ళూరు గిరినాయుడు, పుట్టం బ్రహ్మానందరెడ్డి, కాటంరెడ్డి రవీంద్రారెడ్డి తదితరులతోపాటు ఆయా మండలాల టిడిపి నాయకులు, ఆత్మకూరు మండలంలో మండలాధ్యక్షుడు కేతా వేణుగోపాల్‌రెడ్డి,పార్టీ మండల అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు సుంకర పెంచలచౌదరి, కేతా విజయభాస్కరరెడ్డి, తదితరులంతా మంత్రి ఆనం ఆదేశాలమేరకు టిడిపి సభ్యత్వనమోదు కార్యక్రమాన్ని ముమ్మరంగా నిర్వహిస్తున్నారు. రాష్ట్రంలోనే ఆత్మకూరు నియోజకవర్గాన్ని ప్రథమస్థానంలో నిలపాలన్న సంకల్పంతో వారంతా కార్యక్రమాన్ని సాగిస్తున్నారు.

## వ్యవసాయ మోటార్ల దొంగలను అరెస్టు

### ఆరు మోటర్లు స్వాధీనం, ఇద్దరు అరెస్ట్

**బోగోలు, మేజర్‌న్యూస్ :** బోగోలు మండలం సుందరగిరి వారి కండ్రిక గ్రామానికి చెందిన జంగా సుబ్బారెడ్డి తన పొలానికి నీటి పారుదల కోసం ఎస్‌వీపీఎం కెనాల్ కాలువ కట్ట పైన ఏర్పాటు చేసి విద్యుత్తు మోటారుని 19వ తేదీ రాత్రి ఎవరో గుర్తు తెలియని దొంగలు దొంగిలించుకు పోయారని బిట్రగుంట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు దర్యాప్తులో భాగంగా బుధవారం మండలంలోని నాగులవరం గ్రామంలో మోటారు దొంగిలించిన ముద్దాయి గోగుల సామ్యూల్ కప్పరాల్ల తిప్ప గ్రామానికి చెందిన వ్యక్తిని అదుపులోనికి విచారించగా వారు ఇచ్చిన వాగ్మూలం మేరకు పై కేసులో చోరీ కాబడిన టెక్సమో కంపెనీకి చెందిన 5 హెచ్‌పి విద్యుత్తు మోటారుతో పాటు జలదంకి పోలీస్ స్టేషన్‌కి సంబందించి రెండు 5 హెచ్‌పి విద్యుత్తు మోటార్లు, దగదర్తి పోలీస్ స్టేషన్‌కి సంబందించి-మూడు 5 హెచ్‌పి విద్యుత్తు మోటార్లు మొత్తం ఆరు మోటార్లను స్వాధీనం చేసుకున్నారు. దొంగతనానికి పాల్పడిన మరొక బాలుడిని సంబందిత కోర్టులలో హాజారు పరిచినట్లు బిట్రగుంట ఎస్ఐ కె బొజ్య నాయక్ తెలిపారు.

## పక్కా గృహాలను త్వరితగతిన పూర్తి చేయండి




**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** ఏఎస్ పేట మండలంలో ప్రభుత్వం మంజూరు చేసిన పక్కా గృహాలను త్వరితగతిన పూర్తిచేయాలని జిల్లాహౌసింగ్ పిడి వేణుగోపాల్ తెలిపారు. ఏఎస్పేట మండలంలోని అనుమసముద్రం పెద్దబ్బీపురం గ్రామాల్లోని లేఅవుట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లోని లేఅవుట్లను సందర్శించిన అనంతరం మాట్లాడుతూ.. గ్రామాల్లో లేఔట్‌లో వివిధ దశల్లో ఉన్న పక్కా గృహాలను లబ్దిదారులు మార్చి 2025 కల్లా పూర్తి చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ప్రసన్నకుమారి హౌసింగ్ డీఈ గౌస్ మొద్దీన్ హౌసింగ్ ఏఈ వివేక్, ఇంజనీరింగ్ అసిస్టెంట్ ఖాదర్‌వలీ డేటా ఆపరేటర్ ప్రభాకర్ సచివాలయం సిబ్బంది మసూద్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## పోలీస్ వాహనం ఢీకొని వ్యక్తి మృతి



**బుచ్చిరెడ్డిపాలెం, మేజర్‌న్యూస్ :** బుచ్చిరెడ్డిపాలెం మండలంలోని రేబాల గ్రామంలో నిన్న రాత్రి ప్రమాదం చోటుచేసుకుంది. ఈ రోడ్డు ప్రమా దంలో బెంగాలీకి చెందిన వాసుడు మృతి చెందాడు. బుచ్చిరెడ్డిపాలెంకు చెందిన పోలీసు వాహనం ఆ వ్యక్తిని ఢీ కొట్టిందని చెబుతున్నారు. అయితే పోలీసు వాహనం వస్తున్న సమయంలో బెంగాలీ వాసి మద్యం సేవించి వచ్చి వాహనాన్ని ఢీ కొన్నట్లు కొందరు చెబుతున్నారు. అయితే దీనిపై కేసు నమోదు అయినట్లు సమాచారం. కేసు విషయంపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. అయితే ఇంతవరకు మీడియాకు ఎటువంటి సమాచారాన్ని పోలీసులు అందించలేదు. చనిపోయిన బెంగాలీ వాసి కుటుంబ సభ్యులు అతని మరణంతో రోదిస్తున్నారు. తమకు న్యాయం చేయాలని కోరుతున్నారు.

### వ్యవసాయ కళాశాలకు భూమి కేటాయిస్తే

## ఆందోళన చేపడతాం

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మండలంలోని సున్నవారిచింతల గ్రామంలో ఉదయగిరి ప్రభుత్వ వ్యవసాయ కళాశాలకు భూమి కేటాయిస్తే ఆందోళన చేపడతామని టీడీపీ నాయకుడు ఏ.రమేష్ బుధవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఇటీవల కళాశాల యాజమాన్యం గ్రామంలోని సర్వేనెంబర్ 152లో 361.30 ఎకరాల భూమిలో 100 ఎకరాల తమకు కేటాయించాలని తహసీల్దారు సుభద్రకు విన్నవించారన్నారు. తమ గ్రామంలో అధికంగా పశువుల మేపుకొని జీవనం సాగిస్తున్నారని, భూమి లేని నిరుపేదలూ అధికంగా ఉన్నారన్నారు. ఆ భూమి వారికి కేటాయిస్తే తాము తీవ్రంగా నష్టపోతామన్నారు. ఈ విషయాన్ని గ్రామస్తులంతా కలిసి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ దృష్టికి సైతం తీసుకెళతామని ఆయన తెలిపారు.

# వ్యాపారంగా మారిన ఆధార్ కేంద్రాలు

## జేసీని కలిసిన మాజీ జిల్లా విజిలెన్స్ కమిటీ సభ్యులు



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** పేదలకు అండగా ఉండాల్సిన ఆధార కేంద్రాలను కొంతమంది వ్యాపారంగా చేసుకొని సొమ్ము చేసుకుంటున్నారని మాజీ జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు శేషం సుదర్శన్ ఆరోపించారు. నెల్లూరు నగరంలోని బృందావనంలోని కొటక్ మహీంద్రా బ్యాంక్ కింద ఏర్పాటు చేసి ఉన్న ఆధార్ నమోదు కేంద్రంలో షేక్ ఫయాజ్ అనే వ్యక్తి చిన్నచిన్న ఆధార్‌కి సంబంధించిన సవరణలు, నమోదులో ఎస్సీ ఎస్టీలు పేదల వద్ద అక్రమంగా ఎక్కువ నగదు వసూలు చేస్తున్నారనే విషయం మీద శేషం సుదర్శన్ ఆధార్ కేంద్రం వద్దకి వెళ్లి అక్కడ ఉన్నవారిని అడుగగా 1500 నుంచి 3000 వరకు ఒక్కో వ్యక్తి దగ్గర ఎక్కువ మొత్తంలో డబ్బులు వసూలు చేస్తూ పేదలని ఇబ్బంది పెడుతున్నారని విషయాన్ని గుర్తించారు. అయితే జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లాలో ఐటీడీఏ ఆఫీసు, కలెక్టర్ వారి కార్యాలయ ప్రాంగణంలో ఉచిత ఆధార్ నమోదు చేయడంపై ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ చర్యలు చేపడుతున్న అధికారులు. ఈ విషయాన్ని కొందరు అదునుగా భావించి అనుమతులు లేని ప్రాంతాలలో ఆధార్ కేంద్రాలు నడుపుతూ ఎలాంటి డాక్యుమెంటేషన్ లేకుండానే ఆధార్ నమోదు చేస్తామని ప్రజలను మాయ మాటలతో ప్రేరేపించి ఆశపెటి తపుడు ప్రభుత్వ స్టాంప్ ముద్రలు, గెజిటెడ్ సంతకాలుతో ఫోర్జరి చేస్తూ మోసాలకు పాల్పడుతున్నారు. ఈ విషయాన్ని జాయింట్ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్ళి భవిష్యత్తులో ఇలాంటి వారి మోసాలను అరికట్టాలని ఇలాంటి వారిపైన విచారణ జరిపి క్రమశిక్షణ పరమైన చర్యలు తీసుకోవాలని శేషం సుదర్శన్ జాయింట్ కలెక్టర్‌కి వివరించారు. ఈ విషయంపై సానుకూలంగా స్పందించిన జిల్లా జాయింట్ కలెక్టర్ ప్రభుత్వం పరంగా ఆధార్ కేంద్రాలు ఉన్నపటికీ అందులో సేవలు పొందేలా చర్యలు చేపడతామని, ఇలాంటి ఘటనలకు పాల్పడుతున్న వారిపై చర్యలు చేపట్టి లైసెన్స్ రద్దు చేయిస్తామని జాయింట్ కలెక్టర్ హామీ ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో శేషం సుదర్శన్ వెంట దార చిన్నయ సూరి, సురేష్, రవి, కొండయ్య, భాదితులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరికీ అప్రమత్తత అవసరం



**విడవలూరు, మేజర్‌న్యూస్ :** ప్రమాదాలు జరిగినప్పుడు అప్రమత్తంగా ఉండాలని, మన ప్రాణాలను కాపాడుతుందని ఎన్‌డిఆర్‌ఎఫ్ ఇన్స్‌ఫెక్టర్ రాజు దరిపా అన్నారు. మండలంలోని ఊటుకూరు గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎన్‌డిఆర్‌ఎఫ్ ఆధ్వర్యంలో బుధవారం విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తుఫాను అగ్ని ప్రమాదాలు భూకంపాలు గుండెపోటు వచ్చే సమయాలలో చాలా అప్రమత్తంగా ఉండాలని దాని ద్వారా మన ప్రాణాలను కాపాడుకోవచ్చునని తెలిపారు. ప్రమాదాలు జరిగిన సమయంలో ఎలాంటి ముందస్తు ఆలోచనలతో తప్పించుకోవచ్చు విద్యార్థులకు ప్రయోగాత్మకంగా అవగాహన కల్పించారు. అనంతరం పాఠశాలకు పలు కిట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి నాగపద్మ, సర్పంచ్ వెంకట శేషమ్మ, ప్రధానోపాధ్యాయులు ఏఎస్ఎస్ కుమార్, ఉపాధ్యాయులు, ఎన్‌డిఆర్‌ఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

# బుజబుజ నెల్లూరు సబ్ రిజిస్ట్రార్ ఏవీ ప్రవీణాదేవితో ఇంటర్వ్యూ



**నెల్లూరు, కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :**

**ప్రశ్న :** సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం అంటేనే దళారులతో పని అని విమర్శలు ఉన్నాయి.. మీ పరిధిలో ఎలాంటి సేవలు అందిస్తున్నారు

**జవాబు :** పరిధిలో సుమారు 22 గ్రామాలతో పాటు కార్పొరేషన్ పరిధిలో మరో ఐదు డివిజన్లకు సంబంధించి సేవలందిస్తున్నాం. దళారులతో ప్రమేయం లేకుండా వేగవంతంగా సేవలు అందిస్తున్నాం.. క్రయ విక్రయదారులు నేరుగా కార్యాలయానికి వచ్చి ఎలాంటి సందేహాలు ఉన్న తెలుసుకుని మెరుగైన సేవలు పొందుతున్నారు దళారులను ఆశ్రయించాల్సిన పనిలేదు.

**ప్రశ్న :** రిజిస్ట్రేషన్ ప్రక్రియలో ఆటంకాలు ఏమైనా ఎదురవుతున్నాయా

**జవాబు :** ప్రజలు ఆస్తిని అమ్మాలన్న కొనుగోలు రిజిస్ట్రేషన్ ప్రక్రియకు సంబంధించి ఎలాంటి యాప్ ఏం లేకుండా సేవలందిస్తున్నాం.. ఇటీవల జరిగిన బదిలీల్లో భాగంగా పూర్తి సంఖ్యలో సిబ్బందిని నియమించారు దీంతో మా సేవల్లో ఎలాంటి లోపం లేకుండా మరింత మెరుగ్గా అందించేందుకు వీలు కలుగుతుంది.

**ప్రశ్న :** రిజిస్ట్రార్ కార్యాలయ పరిధిలో నాన్ జ్యుడీషియల్ రిజిస్ట్రేషన్ స్టాంపుల కొరత ఏమైనా ఉందా.. దీనిలో వాస్తవం ఏమిటి?

**జవాబు :** కార్యాలయ పరిధిలో నాన్ జ్యుడీషియల్ స్టాంపుల కొరత ఎక్కడా లేదు జిల్లా వ్యాప్తంగా కొన్నిచోట్ల కొరత ఏర్పడిన బుజబుజ నెల్లూరులో మాత్రం ఫుల్ స్టాక్ ఉండటంపై జిల్లా అధికారులు కూడా ప్రశంసించారు. భవిష్యత్తులో కూడా నాన్ జ్యుడీషియల్ స్టాంపుల కొరత లేకుండా పూర్తిస్థాయిలో స్టాక్ అందుబాటులో ఉంది

**ప్రశ్న :** క్రయవిక్రయదారులకు మీరేం చెప్తారు

**జవాబు :** ప్రజలు ఆస్తిని అమ్మాలన్న, కొనుగోలు చేయాలన్న ఏటువంటి అనుమానాలు ఉన్న వెంటనే దగ్గరలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో సంప్రదించండి. దళారులతో ప్రమేయం లేకుండా నేరుగా కార్యాలయంలో అవినీతి రహితంగా సేవలు అందించేందుకు సిబ్బంది సిద్ధంగా ఉన్నారు. ఏమైనా సలహాలు కావాలన్నా అందించేందుకు సిద్ధంగా ఉన్నాం. సేవలకు సంబంధించి ఎలాంటి ఇబ్బందులు ఉన్న వెంటనే కార్యాలయంలో ఉన్న మమ్మల్ని సంప్రదించండి లేదా ఫోన్ 9440715751 చేయండి. పారదర్శకంగా సేవలందించేందుకు ఎప్పుడు సిద్ధంగా ఉన్నాం.

# వర్షాలు చూసుకొని నాట్లు వేసుకోండి



**విడవలూరు, మేజర్‌న్యూస్ :** తుఫాను ప్రభావంతో కురుస్తున్న వర్షాలు దృష్ట్యా అనుకూలమైన వాతావరణాన్ని దృష్టిలో ఉంచుకొని రైతులు నాట్లు వేసుకోవాలని మండల వ్యవసాయశాఖ అధికారి వెంకట కృష్ణయ్య కోరారు. మండలంలోని రామతీర్థం, వరిణి గ్రామాలలో బుధవారం పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించారు. బంగాళాఖాతంలో ఏర్పడిన తుఫాను కారణంగా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, దీనిని దృష్టిలో ఉంచుకొని అనుకూలమైన సమయంలో మాత్రమే రైతులు నాట్లు వేసుకోవడం వల్ల మేలు జరుగుతుందని తెలిపారు. భారీ వర్షాలకు ముందు నాట్లు వేసుకోవడం వల్ల రైతుల నష్టపోయే ప్రమాదం ఉందని, దీనిని గమనించి నాట్లు వేసుకోవడం మంచిదని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రావెళ్ల మల్లికార్జునరావు, రైతులు, వ్యవసాయ శాఖ విస్తరణ అధికారులు పాల్గొన్నారు.

### అదాని స్కిల్ డెవలప్మెంట్ సెంటర్‌లో

# మెకానికల్, మెరైన్ సిస్టమ్స్ శిక్షణ

## దిశా నిర్దేశం చేసిన సీఈవో జగదీష్ పటేల్



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** మెకానికల్, మెరైన్ సిస్టమ్స్‌పై అదాని స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ నందు మెకానికల్, మెరైన్ శిక్షణ కార్యక్రమాలను బుధవారం అతని స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ప్రారంభం చేయడం జరిగింది. ఈ కార్యక్రమం గురించి పోర్టు సీఈవో జగదీష్ పటేల్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ఒక సంవత్సరం మెకానికల్ ఇంజనీరింగ్, మెరైన్ సిస్టమ్స్ శిక్షణ కల్పించినట్లు ఆయన పేర్కొన్నారు. మొదటిసారిగా 20మంది విద్యార్థులకు శిక్షణ ఇచ్చినట్లు తెలియజేశారు. కోర్సులు చేసుకున్న విద్యార్థులు భారతదేశంలో కాకుండా బయట ప్రాంతాల్లో కూడా ఉపాధి పొందే అవకాశాలు ఉంటుందన్నారు. భారత ఆర్థిక వ్యవస్థ వృద్ధికి దోహదపడడం ద్వారా అదానీ స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ స్కిల్ డెవలప్‌మెంట్ దేశ నిర్మాణ లక్ష్యానికి తోడ్పడుతోందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ రాజన్ బాబు, హెడ్ అండ్ హెచ్‌ఆర్ గణేష్ శర్మ, హెడ్ కార్పొరేట్ వ్యవహారాలు విభాగం కేఎం రామ్, హెడ్ టెక్నో కమర్షియల్ రమేష్ బాబు వేల, ఏఎస్‌డీసీ మేనేజర్ ఆపరేషన్స్ జి.కళ్యాణ్‌కుమార్, అదానీ స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఫేక్ లోన్ యాప్స్‌తో ఆప్రమత్తంగా ఉండండి



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ఫేక్‌లోన్ యాప్స్ అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ కర్నాటి ఇంద్రసేనారెడ్డి బుధవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ యాప్స్ రిజర్వు బ్యాంకు ఇండియాచే ధ్రువీకరించబడినవి కావన్నారు. ఫోన్లో యాప్ డౌన్లోడ్ చేసుకోగానే మీ ఫోన్ కాంటాక్ట్స్, ఫొటో డౌన్లోడ్ చేసుకోవడంతోపాటు ఆధార్, బ్యాంకు ఖాతా వివరాలను తీసుకుంటారన్నారు. లోన్ ఆపర్ను నిరాకరించినా ఖాతాకు నగదు జమ చేసి అధిక వడ్డీ వసూలు చేస్తారన్నారు. నిర్దేశించిన సమయంలో వారికి నగదు చెల్లించకపోతే మిమ్మల్ని పలురకాల ఇబ్బందులు పెడతారని, వాటికి దూరంగా ఉండాలని సూచించారు. ఒకవేళ మీరు మోసపోయినట్లు గుర్తిస్తే పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలని, లేదంటే 1930కి కాల్ చేసి సమాచారం అందించాలని ఆయన కోరారు.

# అర్బన్ హెల్త్ సెంటర్లు తనిఖీ



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు జిల్లా లెప్రసి ఎయిడ్స్ అండ్ టీబీ ఆఫీసర్ డాక్టర్ షేక్ ఖాదరవల్లి సార్ టైలర్స్ కాలనీ, ఆర్టీవో ఆఫీస్ వీధి, చాకలి వీధి అర్బన్ హెల్త్ సెంటర్స్ ను బుధవారం ఆకస్మికంగా తనిఖీ తనిఖీ చేశారు. ఈ తనిఖీలో భాగంగా అడిషనల్ డిఎంహెచ్ఓ మాట్లాడుతూ.. అర్బన్ హెల్త్ సెంటర్లోలో జరిగే ప్రెసెంట్ టీబి ఎగ్జామినేషన్స్, టీబి నోటిఫికేషన్‌ని, టిబి కార్డ్స్ నీ వెరిఫై చేయడం జరిగింది. దీనికి సంబంధించి అర్బన్ సెంటర్ సిబ్బందికి పలు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది. అర్బన్ హెల్త్ సెంటర్ పరిధిలో వైరల్ ఫీవర్స్ ఏమైనా నమోదయ్యా అని మెడికల్ ఆఫీసులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో టీబి నివారణ సిబ్బంది, యుపిహెచ్‌సి ఆరోగ్య కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

# ఆమంచర్ల, సౌత్ మోపూరు గ్రామాలలో పొలం పిలుస్తోంది




**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ మండలంలోని ఆమంచర్ల, సౌత్ మోపూరు గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నెల్లూరు జిల్లా వ్యవసాయధికారిణి పి.సత్యవాణి హాజరై రైతులతో మాట్లాడుతూ.. వరి పంటలో పాటించవలసిన పోషక యాజమాన్యం గురించి వివరించారు. విచక్షణ రహితంగా రసాయన ఎరువులు వాడడం వలన పంట ఆరోగ్యం దెబ్బతినడమే కాకుండా సాగు ఖర్చు పెరుగుతుందని కావున సిఫార్సు చేసిన మోతాదులోనే రసాయన ఎరువులు వాడాలని తెలియజేశారు. జిల్లాలో రైతులకు కావలసిన మేరకు యూరియా, డీఏపీ, పోటాష్ రసయనిక ఎరువుల నిల్వలు ఉన్నాయని కావున రైతులు ఆందోళన చెందవద్దని తెలియజేశారు. తదుపరి సహాయ వ్యవసాయ సంచాలకులు నర్సోజీ మాట్లాడుతూ.. వరిలో చీడ పీడల గురించి వివరించి వాటి నివారణ కొరకు చేపట్టవలసిన యాజమాన్య పద్ధతులను తెలియజేశారు. తదుపరి సహాయ వ్యవసాయ సంచాలకులు శేషగిరి రావు మాట్లాడుతూ.. ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకం ద్వారా పంట బీమా చేసుకోవాలని దీనికొరకు సమీపంలోని రైతు సేవా కేంద్రాన్ని సంప్రదించి ఒక ఎకరం వరి పంటకు 168/- రూపాయలు ప్రీమియం చెల్లించి పంట బీమా చేసుకున్నట్లయితే 42వేల రూపాయలు బీమా సౌకర్యం కల్పించబడునని తెలియజేశారు. బ్యాంకు నందు పంట రుణాలు తీసుకునే రైతులు బ్యాంకు లోనే పంట బీమా చేయబడుతుందని ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. నెల్లూరు సహాయ వ్యవసాయ సంచాలకులు ఎన్.శ్రీనివాసులు మాట్లాడుతూ.. నూతన కౌలుదారు చట్టం గురించి తెలియజేశారు. నెల్లూరు రూరల్ మండల వ్యవసాయాధికారి ఎస్.వి నాగమోహన్ మాట్లాడుతూ.. వరిలో సూక్ష్మ దాతు లోపాలను గురించి వివరిస్తూ జింకులోప నివారణ గురించి రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆమంచర్ల గ్రామ పంచాయతీ కార్యదర్శి చిరంజీవి ఆమంచర్ల గ్రామ వ్యవసాయ సహాయకులు శివ ప్రసాద్, సౌత్ మోపూర్ గ్రామ వ్యవసాయ సహాయకులు రామలక్ష్మి, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సాధికారత, బాలల అభివృద్ధిపై అవగాహన




**బోగోలు, మేజర్‌న్యూస్ :** బోగోలు మండలం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులంలో బుధవారం మహిళా సాధికారత, బాలల అభివృద్ధి పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. స్త్రీ, శిశు సంక్షేమ సాధికారత శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ బి.హేన సుజన్ సూచనలు మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం, బేటి బచావో బేటి పడావో, బాల్య వివాహాలు అరికట్టడం, బ్యాడ్ టచ్, గుడ్ టచ్, రక్తహీనత, మెన్స్ట్రువల్ హైజెన్, లాభాలు, సూచనలు గురించి తెలియజేశారు. సఖి వన్ స్టాప్ సెంటర్ సిబ్బంది బాలవివాహాల నిరోధక చట్టం 2006 గురించి వివరణ సమావేశ నిర్వహించారు. మహిళలకు మరియు పిల్లలకు అందుబాటులో చైల్డ్ అండ్ ఉమెన్ హెల్ప్ లైన్ నెంబర్స్ గురించి, 1098, 181, 112 ఉన్న చట్టపరమైన రక్షణలో మరి సహాయ వ్యవస్థలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో 5వ తరగతి నుంచి పదో తరగతి విద్యార్థులు, ప్రిన్సిపల్ ఎన్.పద్మావతి, ఫ్యాకల్టీ స్టాఫ్ సిహెచ్ నిర్మల, కె.సునీత, డీ.అనపమా, సఖి వన్ స్టాఫ్ సెంటర్ నుంచి లీగల్. ఎన్.ప్రశాంతి, సోషల్ కౌన్సిలర్ టి.కమల, కేస్ వర్కర్, జి.సాధన, ఐసీడీఎస్ సీడీపీఓ కె.సౌజన్య, సూపర్వైజర్ కె.కోటేశ్వరమ్మ, అంగన్వాడీ టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.

## 55 సంవత్సరాలుగా రైతుల సేవలో ఏరిస్..



**పొదలకూరు / చేజర్ల, మేజర్‌న్యూస్ :** ప్రముఖ అగ్రగామి సంస్థ ఏరిస్ ఆగ్రో లిమిటెడ్ వారు దిగ్విజయంగా 55 వసంతాలు పూర్తి చేసుకుని 56వ సంవత్సరంలో అడుగు పెడుతున్న సందర్భంగా బుధవారం చేజర్ల మండలం నాగులు వెలటూరు గ్రామంలో రైతు అవగాహన సదస్సు, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఏరిస్ సంస్థ డిప్యూటీ డైరెక్టర్ జయ ప్రదీప్ సుబమన్యన్ మాట్లాడుతూ.. వ్యవసాయ రంగంపై అవగాహన కల్పిస్తూ ప్రస్తుతం నేల యొక్క ఆరోగ్య పరిస్థితులు తెలుసుకొని భూసార పరీక్షలు నిర్వహిస్తూ సమగ్ర పోషక యాజమాన్యం ద్వారా వ్యవసాయ పంటలలో అధిక దిగుబడులు సాధించడమే కాకుండా, దేశానికి పౌష్టికాహారం కూడా అందించవచ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో రత్తయ్య, మాధవ్ పి.వెంకటేశ్వరరావు, సీనియర్ మేనేజర్, బి.సుందర్ రాజు, సీనియర్ మేనేజర్, కె.అనిల్ రెడ్డి, మధు, స్టాఫ్, ఎరువుల షాపుల డీలర్లు పలువురు పాల్గొన్నారు.

## క్రేన్స్ వర్సిటీతో ఆర్ఎస్ఆర్ ఒప్పందం



**బోగోలు, మేజర్‌న్యూస్ :** బోగోలు మండలం కడనూతల రామిరెడ్డి సుబ్బ రామిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం శిక్షణ, ఉపాధికి సంబంధించి కీలక ఒప్పందం జరిగింది. ప్రముఖ ఎలక్ట్రానిక్స్, సాఫ్ట్వేర్ ట్రైనింగ్ సంస్థ అయిన క్రేన్స్ వర్సిటీ బెంగళూరు వారిచే విద్యార్థులకు ఎలక్ట్రానిక్స్ రంగంలో వివిఎల్ఎస్ఐ, ఎంబెడెట్ సిస్టమ్స్, ఐఓటి నందు అత్యాధునిక శిక్షణ, ఉద్యోగ అవకాశాలు కల్పించుటకు అవగాహన ఒప్పందం (ఎంఓయు) కుదుర్చుకోవడం జరిగింది. ఈ ఒప్పందంతో క్రేన్స్ వర్సిటీ లాంటి ప్రముఖ సంస్థతో ఆర్ఎస్ఆర్ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులకు ఆధునిక, సాంకేతిక రంగాలలో శిక్షణకు, బహుళ జాతి సంస్థల్లో ఉపాధికి ఒక మార్గం ఏర్పరిచినట్లు అయింది. ఈ కార్యక్రమంలో క్రేన్స్ వర్సిటీ వైస్ ప్రెసిడెంట్ అర్పిత మిత్ర, ఆర్ ఎస్ ఆర్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పివిఎన్ రెడ్డి, కళాశాల ఏవో ఆర్వి రమణారెడ్డి, ఈసీఈ విభాగాధిపతి వి.సునీల్ రెడ్డి, ప్లేస్మెంట్ ఆఫీసర్ ఏ.మహేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మినుము రైతులకు వ్యవసాయ సూచనలు




**రాపూరు, మేజర్‌న్యూస్ :** మినుము సాగు చేస్తున్న రైతులకి బుధవారం మండల వ్యవసాయ అధికారి సోమసుందర్ పలు సూచనలు చేశారు. పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా సిద్దవరం గ్రామంలో ఆయన మాట్లాడుతూ.. మినుము పైరులో ఇప్పుడు శనగ పచ్చ పురుగు ఆశించడం గమనించడం జరిగిందన్నారు. దీని నివారణకు నువేలరాన్ 250ఎంఎల్, క్లోరిపైరిఫాస్ 50ఈసి 250ఎంఎల్ ఒక ఎకరాకు కలిపి పిచికారీ చేసుకోవాలని కోరారు. అలాగే వరి పండించే రైతులు సాధారణ పద్ధతుల్లో కాకుండా డ్రం సీడర్ పద్ధతిలో సాగు చేసుకుంటే ఎకరాకు 10కేజీల విత్తనం సరిపోతుందన్నారు. తద్వారా నాట్లుకి పెట్టే ఖర్చు 5 నుంచి 6వేల రూపాయలు ఆదా అవుతుందన్నారు. రైతులు ఎవరికైనా డ్రం సీడర్ కావాలంటే వెంకటాద్రి అనే రైతు వద్ద అందుబాటులో ఉందని 9346399406 నంబర్‌లో సంప్రదించ వచ్చని తెలిపారు.

## వీఎస్‌యూ పరిశోధన విద్యార్థి స్వాతికి డాక్టరేట్



**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** కోవూరుకి చెందిన అత్తులూరి చలపతిరావు కుమార్తె అత్తులూరి డాక్టర్ వెంకటస్వాతి కాకుటూరు విక్రమ సింహపురి విశ్వవిద్యాలయంలో మెరైన్ బయాలజీ విభాగానికి చెందిన డాక్టర్ సిహెచ్. వెంకటరాయులు పర్యవేక్షణలో అత్తులూరి వెంకట స్వాతి 'శ్రిమ్ప్ లిటోపెనియస్ వన్నామీలో ప్రోబ యోటిక్ బ్యాక్టీరియా నిర్ధారణ, గుర్తింపు, వాటి ఇమ్యూన్ ప్రతిస్పందనపై అధ్యయనం' అనే అంశంపై తన పరిశోధన విజయవంతంగా పూర్తి చేశారు. ఈ సందర్భంగా, బుధవారం ఉదయం విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య ఎస్.విజయ భాస్కర రావు వెంకట స్వాతికి డాక్టరేట్ పట్టభద్రత ప్రదానం చేశారు.

## ప్రతి ఒక్కరికి పని కల్పించండి



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** గ్రామాల్లో అడిగిన ప్రతిఒక్కరికి ఉపాధి హామీ పని కల్పించాలని ఇన్‌చార్జ్ ఎంపీడీవో అప్పాజీ పేర్కొన్నారు. బుధవారం స్థానిక స్త్రీశక్తి భవనంలో ఉపాధి హామీ సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పంచాయతీల్లో గ్రామసభ నిర్వహించి మరణించ చిన, శాశ్వితంగా వలస వెళ్లి వారి జాబ్కార్డులను తొలగించాలన్నారు. 18 ఏళ్ళు నిండిన ప్రతిఒక్కరికి జాబ్ కార్డు మంజూరు చేయాలన్నారు. గోకులం షెడ్ హార్టికల్చర్ లక్ష్యాలను అధిగమించాలన్నారు. పనుల వద్ద కూలీలకు మౌలిక వసతులు కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీవో శ్రీనివాసరావు, ఈసీ సువార్తయ్య, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బంగారం చోరీపై కేసు నమోదు

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** పట్టణంలోని ఇందిరానగర్ కాలనీలో బంగారం చోరీపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ ఇంద్రసేనారెడ్డి బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన విలేఖరులతో మాట్లాడుతూ.. కాలనీకి చెందిన సగిలి జయరాజ్ అన్న ప్రసాద్ వివాహం వచ్చేనెల 8వ తేదీ జరగనుందన్నారు. ఈ తరుణంలో అతని స్నేహితుడు శివకేశవతో కలిసి మంగళవారం పెళ్లికార్డులు పంచి ఇంటికొచ్చారు. జయరాజ్ నిద్రిస్తున్న సమయంలో అదే కాలనీకి చెందిన ఓ మైనర్ బాలుడు అతని మెడలో ఉన్న చైను. వేలికి ఉన్న ఉంగరాన్ని తీశాడన్నారు. మరో ఉంగరాన్ని తీస్తుండగా జయరాజ్ నిద్రలో నుంచి మేల్కొని గమనించాడు. ఇది గ్రహించిన ఆ మైనర్ బాలుడు వెంటనే పరుగులు తీసి తలుపులు వేసి పరారయ్యాడు. పోలీసులకు జయరాజ్ ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి చోరీ చేసిన బంగారును రికవరీ చేసినట్లు ఆయన తెలిపారు.

# ఘనంగా రాజ్యాంగదినోత్సవం



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు పట్టణంలోని జిల్లాపరిషత్ బాలికోన్నత పాఠశాలలో మంగళవారం ప్రధానోపాధ్యాయిని కె.కోటేశ్వరమ్మ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగదినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించగా డివిజన్ ఉపవిద్యాశాఖాధికారి గోపాల్ అతిధిగా హాజరయ్యారు. భారతరాజ్యంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. రాజ్యాంగపీఠిక, రాజ్యాంగ ప్రతిజ్ఞలతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రధానోపాధ్యాయిని మాట్లాడుతూ.. డాక్టర్ అంబేద్కర్ ఆశయాలైన స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం భావాలను అందరూ పంపొందించుకోవాలని కోరారు. డిప్యుటిడియివో గోపాల్ మాట్లాడుతూ డాక్టర్ అంబేద్కర్ ఎంతగానో శ్రమించి దేశంలోని అన్నివర్గాల ప్రజలను దృష్టిలో ఉంచుకొని రాయబడిన భారత రాజ్యాంగ గొప్పతనాన్ని గురించి వివరించారు. ఈపాఠశాల సాంఘిక ఉపాధ్యాయిని డి.పద్మమ్మ రాజ్యాంగ రూపశిల్పి జీవితచరిత్రను, రాజ్యాంగదినోత్సవ, సోషల్‌డే ప్రాధాన్యతల గురించి వివరించారు. రాజ్యాంగం, విలువలు తదితరాలను గురించి హైమావతి, వి.భారతిలు వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థినిలకు రాజ్యాంగ దినోత్సవం అంశంగా వ్యాసరయన, క్విజ్, డ్రాయింగ్, ఉపన్యాసాలు తదితర పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతీప్రధానం గావించారు. అనంతరం విద్యార్థినిలచే నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి.

# సాగునీటి సంఘాల ఎన్నికలను పక్కాగా నిర్వహించాలి

**సోమశిల ప్రాజెక్టు ఈఈ మల్లికార్జున**





**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** జిల్లాలో సాగునీటి సంఘాల ఎన్నికలను పక్కాగా నిర్వహించేందుకు అధికారులు సిద్ధం కావాలని సోమశిల ప్రాజెక్టు ఈఈ మల్లికార్జున అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో సాగునీటి సంఘాల ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఎలక్షన్ అధికారులు, అసిస్టెంట్ ఎలక్షన్ అధికారులకు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. నామినేషన్ల స్వీకరణ, ఉపసంహరణ, పోటీలో నిలిచిన అభ్యర్థి, ఏకగ్రీవంగా ఎంపికైన అభ్యర్థి ప్రకటన మొదల్కైన అంశాలకు సంబంధించి పవర్‌పాయింట్ ప్రజేంటేషన్ ద్వారా అధికారులకు అవగాహన కల్పించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో డీఈ అంకమ్మరావు, పలువురు డిఇలు, ఏఇలు, తహశీల్దార్లు, డిప్యూటీ తహశీల్దార్లు పాల్గొన్నారు.

# తక్కువ మోతాదులో యూరియా వినియోగించాలి : ఏఓ జోత్స్న రాణి



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** తక్కువ మోతాదులో యూరియా వినియోగించాలని రైతులు ఈ సూచన పాటించాలని మండల వ్యవసాయ శాఖ అగ్రికల్చర్ ఆఫీసర్ జోత్స్న రాణి అన్నారు. బుధవారం కృష్ణపట్నం గ్రామపంచాయతీ కార్యాలయంలో రైతులతో అవగాహన కార్యక్రమాన్ని జరిపారు. ఈ సందర్భంగా ఏఓ మాట్లాడారు. నత్రజని ఎక్కువగా వాడకం మూలంగా వరి పంట దిగుబడి తగ్గిపోతుందని తెలియజేశారు. అదేవిధంగా వేరుశనగ పంటలో యాజమాన్య సంరక్షణ చర్యలు పాటించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుతానికి 200 మెట్రిక్ టన్నుల యూరియాను రైతులకు సరఫరా చేసిందని ఆమె తెలిపారు. సొసైటీల ద్వారా అందజేసినట్లు పేర్కొన్నారు. రైతులకు అవసరమైన ఎరువులు పంపిణీ చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని వ్యవసాయ శాఖ అగ్రికల్చర్ ఆఫీసర్ పేర్కొన్నారు. తమ శాఖ నివేదిక ప్రకారం సుమారు 9500 ఎకరాల్లో వరి సాగు చేస్తుండగా ప్రస్తుతానికి వెయ్యి ఎకరాల్లో వరి నాట్లు వేయడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా సుమారు 120 ఎకరాల్లో వేరుశనగ పంట సాగులో ఉందన్నారు. రైతులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని ఆమె తెలిపారు.

# హిజ్రా లీడర్ హాసిని దారుణ హత్య

- టపాతోపు వద్ద హిజ్రా లీడర్ హాసిని దారుణ హత్య తో పెద్ద ఎత్తున నెల్లూరు ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకున్న హిజ్రాలు
- ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు భారీ బందోబస్తు
- హాసినిది తిరుపతి కావడంతో తిరుపతి నుంచి నెల్లూరు నుంచి వందల సంఖ్యలో ఆసుపత్రికి చేరుకుంటున్న హిజ్రాలు



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు జిల్లా కొడవలూరు మండలం టపాతోపు వద్ద దారికాచి హిజ్రా నాయకురాలు హాసినిని కొందరు దుండగులు కత్తులతో పొడిచి దారుణ హత్య, పోస్టుమార్టం నిమిత్తం హాసిని మృతదేహాన్ని ప్రభుత్వాసుపత్రి వద్దకు తరలించారు. దీంతో ఈ విషయం తెలుసుకున్న ఉమ్మడి నెల్లూరు జిల్లా తిరుపతి జిల్లా లలోని హిజ్రాలు భారీ ఎత్తున నెల్లూరు ప్రభుత్వాసుపత్రి వద్దకు చేరుకొని నేలపై బైఠాయించి నిరసన తెలియజేశారు, ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా భారీ ఎత్తున పోలీసులు ఆసుపత్రి వద్దకు చేరుకొని పరిస్థితిని అదుపులో ఉంచుతున్నారు.. హాసినిది స్వస్థలం తిరుపతి కావడంతో తిరుపతి నుండి కూడా భారీగా హిజ్రాలు ఆమె తరపు వారు ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకుంటున్నారు.

## సకాలంలో పాఠ్యప్రణాళికను పూర్తి చేయాలి



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మండలంలోని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యయులు సకాలంలో పాఠ్యప్రణాళిక పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలని ఎంఈవో–2 తోట శ్రీనివాసులు పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని నార్త్ ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులు పఠన, అభ్యసనా సామర్థ్యాలను పరిశీలించారు. అనంతరం మధ్యాహ్న రుచి చూసి విద్యార్థులకు ప్రభుత్వం సూచించిన మోనూ ప్రకారం భోజనం వడ్డించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సయ్యద్ జాఫర్ మో హిద్దీన్, సలీం తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వాములు గ్రామ బిక్షాటన



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** పాపిరెడ్డి నగర్‌లో వెలసి యున్న శ్రీ శ్రీ శ్రీ వేదగాయత్రి దేవి శ్రీ అయ్యప్ప స్వామి వారి దేవస్థానం నుంచి అయ్యప్ప స్వాములు శివస్వాములు బుదవారం గ్రామ బిక్షాటన చేసారు. ఈ బిక్షాటనకి స్వాములు పెద్ద ఎత్తున పాల్గొన్నారు పట్టణ వీదుల్లోస్వామియ్ శరణం అయ్యప్పఅంటు బిక్షాటన చేశారు. అనంతరం స్వాములు మాట్లాడుతూ.. డిసెంబర్ మూడవ తేదిన పాపిరెడ్డి నగర్‌లో వున్న వేదగాయత్రి అయ్యప్ప స్వామి గుడిలో గొప్ప అన్నదాన కార్యక్రమం కలదని దానికి అందరు రావాలని స్వాములు తెలియజేశారు.

## టీపీ గూడూరులో కాకాణి పర్యటన

**తోటపల్లి గూడూరు, మేజర్‌న్యూస్ :** మండలంలోని సౌత్ ఆములూరు, మాచర్ల వారి పాలెం గ్రామంలో ఇటీవల మృతి చెందిన చెరుకూరు సుబ్బమ్మ కుటుంబాన్ని బుధవారం మాజీ వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పరామర్శించారు. చెరుకూరు సుబ్బమ్మ తోటపల్లి గూడూరు మండల పరిషత్ ఉపాధ్యక్షులు స్థానిక వైకాపా నేత చెరుకూరు శ్రీనివాసులు నాయుడుకు స్వయాన పెద్దమ్మ కావడంతో, ఈ పరామర్శకు ప్రాధాన్యత చేకూరింది. సర్పంచ్ చెరుకూరు సరళమ్మను శ్రీనివాసులు నాయుడును కుటుంబ సభ్యులను పరామర్శించి మాజీ మంత్రి సంతాపం వ్యక్తం చేశారు. మాజీ మంత్రి కాకాణితో పాటుగా, తోటపల్లి గూడూరు మండల, వైఎస్ఆర్సిపి అధ్యక్షులు ఉప్పల శంకరయ్య గౌడ్, స్థానిక వైకాపా యువ నేతలు వేముల శ్రీనివాసులు, రంగినేని కిషోర్, రంగినేని కిరణ్, షేక్ రహీం, ఏసోబు, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధులకు, పేదలకు అన్నదాన కార్యక్రమం

**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ మండలంలోని సౌత్ మోపూర్ గ్రామానికి చెందిన పవర్ యూత్ స్వచ్ఛంద సేవ సంస్థ సభ్యుడు మన్నెం లక్ష్మణ్ జన్మదినం సందర్భంగా బుధవారం వృద్ధుల ఆశ్రమం నందు, రోడ్ల ప్రక్కల ఉన్న నిరాశ్రయులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఒక్క పూట అందరికీ అన్నదానం చేయడం నాకు ఎంతో సంతోషంగా ఉందని, పవర్ యూత్ స్వచ్ఛంద సేవా సంస్థ కొన్ని సంవత్సరాల నుంచి వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమాలు, నిరుపేద కుటుంబంలో ఉన్న చిన్నారులకు దుస్తుల పంపిణీ, రక్తదాన కార్యక్రమాలు ఇలా ఎన్నో సేవా కార్యక్రమాల్లో ముందుకెళ్తున్నామని తెలియజేశారు. మా సంస్థకు సహకరిస్తున్న దాతలకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. అదేవిధంగా మా స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా ఎవరైనా సేవ కార్యక్రమాల్లో పాల్గొనాలి అనుకుంటే 7997997091 ఈ నెంబర్‌కి సంప్రదించండి. కార్యక్రమంలో పవర్ యూత్ స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకుడు కొగిలి రమేష్ రాజు, సభ్యులు మన్నెం లక్ష్మణరావు, వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# భారీవర్షాలసమయంలో అప్రమత్తంగా వైద్యారోగ్యశాఖ





**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** వాతావరణశాఖ సూచనల మేరకు ఈనెల 26వ తేదీ నుండి 28వ తేదీ వరకు తుఫాన్ ప్రభావంతో భారీ వర్షాలు కురవనున్నాయంటూ జిల్లా కలెక్టర్, జిల్లా వైద్య, ఆరోగ్యశాఖాధికారిల ఆదేవాల మేరకు ఆత్మకూరులో ఆశాఖ అధికారులు, సిబ్బంది అప్రమత్తమయ్యారు. భారీవర్షాలు, ఈదురుగాలులు వీచే అవకాశం ఉన్నందున తుఫాన్‌బేసిక్ క్యాంప్‌లను నిర్వహించేలా ఆత్మకూరు అర్బన్ పిహెచ్‌సి వైద్యాధికారిణి డాక్టర్ అస్మా నిర్ణయించి ఆమేరకు 3బృందాలను ఏర్పాటుచేసి వారితో మంగళవారం ప్రత్యేకంగా సమావేశం నిర్వహించారు. ప్రజలకు ఈ బృందాల వారు 24 గంటలపాటు అందుబాటులో ఉండాలని, అవసరమైన వైద్యసేవలను అందించాలని, హాస్పిటల్‌ను కూడా 24గంటలపాటు ఓపెన్ చేసి ఉంచాలని, అన్ని రకాల మందులు కూడా సిద్ధంగా ఉన్నాయని ఆమె పేర్కొన్నారు. లోతట్టు ప్రాంతాల్లో గర్భిణీలు, ఐదురోజులలోపు ప్రసవించిన మహిళలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని సూచించారు. లోతట్టు ప్రాంతాలకు అవసరమైన అన్ని వైద్యసేవలను అందించేలా ఈ బృందాలు పర్యవేక్షించాలని డాక్టర్ సూచించారు. వైద్యాధికారిణి డాక్టర్ అస్మా ఆధ్వర్యంలో స్థానిక ఆంధ్రప్రదేశ్ గురుకుల పాఠశాలలో విద్యార్థినిలకు హిమోగ్లోబిన్ పరిక్షలు నిర్వహించారు. వారికి ఆరోగ్యం, వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత, భారీవర్షాల సమయంలో జాగ్రత్తలు గురించి వివరించారు. కార్యక్రమంలో ఎంపిహెచ్ఈఓ సిద్ధం సుధాకర్, ఎంపిహెచ్ఎస్ (ఎఫ్) యు.పార్వతి, ఏఎన్ఎంలు, సిబ్బంది, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మహిళల స్వయం ఉపాధికి విరివిగా రుణసదుపాయం



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ప్రధానమంత్రి స్వానిధి కార్యక్రమం ద్వారా మహిళల ఉపాధికి, ఇప్పటికే నిర్వహిస్తున్న దుకాణాల అభివృద్ధికి విరివిగా స్వల్ప వడ్డీతో రుణ సదుపాయం కల్పిస్తామని ఆత్మకూరులోని కెనరా బ్యాంక్-1మేనేజర్ వెంకటేష్ పేర్కొన్నారు. బుధవారం స్తానిక మెప్మా టిఎంసి జి.మాధవి ఆధ్వర్యంలో ఆత్మకూరు పట్టణంలోని ఏసిఎస్‌ఆర్ కాలనీలో 1, 2, 3 సమాఖ్యల మహిళల అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమం ప్రాంతాలవారీగా నవంబర్ 18వ తేదీ నుండి డిసెంబర్ 2వ తేదీ వరకు నిర్వహించేలా నిర్ణయించారని మాధవి పేర్కొన్నారు. అందులోభాగంగా ఏర్పాటుచేసిన సదస్సులో పాల్గొన్న కెనరా బ్యాంక్-1 మేనేజర్ వెంకటేష్ మాట్లాడుతూ.. ముద్ర కార్యక్రమం, స్వానిధి కార్యక్రమం ద్వారా ఉపాధికోసం మహిళలకు సున్నఖాతాలు ప్రారంభించి రుణసౌకర్యం కల్పిస్తామన్నారు. కేవలం 75పైజల వడ్డీ మాత్రమే వసూలు చేస్తామని, రుణాలు పొందినవారు ప్రతినెలా 10వ తేదీలోగా కంతులు చెల్లించాలని, బ్యాంక్‌ఖాతాలు లేనివారికి ఇక్కడికిక్కడే ప్రారంభిస్తామని వెంకటేష్ పేర్కొన్నారు. పిఎంస్వానిధి (ప్రధానమంత్రి వీధి విక్రయదారుల ఆత్మనిర్భారానిధి అని, ఈకార్యక్రమం ద్వారా డిసెంబర్ 2వ తేదీలోగా ఆసక్తిగల, అర్హులు దరఖాస్తులు చేసుకోవాలన్నారు. 10వేల నుండి 1లక్షల రూపాయల వరకు అంచెలంచెలుగా రుణసదుపాయం కల్పిస్తామని బ్యాంక్ మేనేజర్ పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని వెంకటేష్ కోరారు. ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని అన్ని సమాఖ్యల ప్రాంతాల్లో ఈ కార్యక్రమం గురించి అవగాహనా సదస్సులు నిర్వహిస్తున్నామని, బ్యాంక్‌ఖాతాలు లేనివారికి సున్నబ్యాలెన్స్‌తో అక్కడికక్కడే ఖాతాలు ప్రారంభిస్తున్నామని, అవసరమైన వారికి రుణసౌకర్యం బ్యాంకుల ద్వారా కల్పిస్తున్నామని మెప్మా టిఎంసి మాధవి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో 1, 2, 3 సమాఖ్యల సభ్యులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

- కనీససౌకర్యాలు కల్పించాలి
- సమ్మెకాలంలో ఇచ్చిన హామీలు అమలుచేయాలి

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** మున్సిపల్ కార్మికుల సమస్యలు సత్వరమే పరిష్కరించాలని, కనీససౌకర్యాలు కల్పించాలని, గత సమ్మె సమయంలో ఇచ్చిన హామీలు అమలు చేయాలని సిఐటి నాయకులు, సిఐటియు అనుబంధ ఏపి మున్సిపల్ వర్కర్స్‌అండ్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు కోరారు. సిఐటియు నాయకులు మాట్లాడుతూ.. పట్టణాల విస్తరణ దామాషాలో సిబ్బందిసంఖ్యను పెంచాలని, ఇంజనీరింగ్, పారిశుధ్య, ఎన్ఎంఆర్, కోవిడ్, బదిలీ తదితర సిబ్బంది, కార్మికులకు చట్టబద్ధమైన వారాంతపు సెలవులు, క్యాజువల్, జాతీయ సెలవులు పక్కాగా అమలు చేయాలని, పనిముట్లు, రక్షణపరికరాలు, భద్రతాసౌకర్యాలు కల్పించాలని, వాహనాలకు మరమ్మత్తులు చేయించాలని, యూనిఫారం, చెప్పులు, సబ్బులు, నూనెలు, టవల్స్‌ను సకాలంలో ఇవ్వాలని వారు కోరారు. ఈపిఎఫ్, ఇఎస్ఐ అములో లోపాలను సరిచేసి నాలుగు ఖాతాలను ఒకే ఖాతాలోకి తేవాలని, మరణించిన కార్మికుల కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని, ఆప్కాస్ ద్వారా రిటైర్మెంట్ అయిన కార్మికుల పిల్లలకు ఉపాధి కల్పించాలని, గతంలో 17రోజుల సమ్మెకాలంలో జీతం, 1000రూపాయల పండుగ కానుక చెల్లించాలని, అప్పట్లో ప్రభుత్వం అంగీకరించి మినిట్స్ కాపీలో చేర్చిన రిటైర్‌మెంట్ బెనిఫిట్, ప్రమాదమృతులకు ఎక్స్‌గ్రేషియా 5నుండి 7లక్షలకు పెంచడం, దహన సంస్కారాలకు ఇచ్చే మొత్తాన్ని 20వేలకు పెంచాలని, విజయవాడలో వరదల్లో విధులు నిర్వహించిన వారికి ఒక నెల బోనస్‌గా ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు.

# అంగన్‌వాడీల ఉద్యమం ఫలించేనా..

- అమలుకునోచుకోని నాటి వైసీపీ సర్కారు హామీలు
- నేటి టీడీపీ మామీలపై ఎదురుచూపులు



అంగన్‌వాడీ కార్యకర్తల ధర్నా ఫైల్‌ఫోటో

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ప్రభుత్వ నియమాలమేరకు విద్యార్హతలు కలిగి, ఇంటర్వ్యూలల్లో నెగ్గి అంగన్‌వాడీ కార్యకర్తలుగా నామమాత్రపు గౌరవవేతనంతో నియమితులై దశాబ్దాల తరబడి కొనసాగుతుండగా వారికి కనీసవేతనాలు లబించే పరిస్థితి కానరావడంలేదు. 500 రూపాయలతో ప్రారంభమైన అంగన్‌వాడీ కార్యకర్తలు, 250రూపాయలతో ప్రారంభమైన అంగన్‌వాడీ సహామాయకులకు తరచూ ఉద్యమాలు సాగించగా అప్పుడప్పుడూ ప్రభుత్వాలు కొద్దికొద్దిగా వేతనాలు పెంచి నేడు అంగన్‌వాడీ కార్యకర్తలు 11500 రూపాయలు, సహాయకులు 7000 రూపాయల గౌరవవేతనం పొందుతున్నారు. పూర్తిసమయం కేటాయించి చిన్నారులకు పూర్వప్రాథమిక విద్యను అందిస్తూ గర్భిణీలు, బాలింతలకు పౌష్టికాహారం అందిస్తూ వారి ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకుంటున్న అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకులు కనీసవేతనాలు కూడా లభించడంలేదంటూ గతసంవత్సరం డిసెంబర్ 12వ తేదీ నుండి జనవరి 24వ తేదీ వరకు నిరవధికసమ్మె చేశారు. ధర్నాలు చేశారు. వివిదరకాల నిరసనలు చేశారు. వైసిపి మినహా అన్ని రాజకీయపార్టీలు, వివిద ప్రజాసంఘాలవారు మద్ధతిచ్చారు. సిఐటియు ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఈ ఉద్యమం కొనసాగింది. అయితే అప్పటి వైసిపి ప్రభుత్వం అనేకరకాలుగా వారిని బెదిరించారు. నోటీసులిచ్చారు. ఉద్యోగాలు తొలగిస్తామంటూ షోకాజ్ నోటీసులిచ్చారు. సచివాలయ సిబ్బందితో అంగన్‌వాడీ కేంద్రాలు నిర్వహిస్తామంటూ తాళాలు కూడా పగులగొట్టించారు. వారందరి ఉద్యోగాలు తొలగించి కొత్తవారిని నియమించుకునేలా నోటిఫికేషన్లు కూడా సిద్ధం చేశారు. దీర్ఘకాలింగా సంఘటితమైన అంగన్‌వాడీలు 43రోజులపాటు సమ్మెచేసి సంక్రాంతి, క్రిస్‌మస్ పండుగలను సైతం లెక్కచేయకుండా శిబిరాల్లోనే ఉన్నారు. పలుదపాలు అప్పటి వైసిపి ప్రభుత్వం ఉద్యమనేతలతో చర్చలు జరపడం, విఫలం కావడంతో 42వరోజుకు సమ్మె చేరిన సందర్భంగా ప్రభుత్వం తమ సలహాదారు సజ్జలరామకృష్ణారెడ్డిద్వారా ఉద్యమనేతలతో చర్చలు జరిపి కొన్ని హామీలిచ్చారు. అంగన్‌వాడీల వేతనాలు పెంచాలని, 26వేలరూపాయల కనీసవేతనాలివ్వాలని, మినీ అంగన్‌వాడీలను మెయిన్‌లుగా మార్చాలని, పెన్షన్ అమలుచేయాలని, గ్రాట్యుటి ఇవ్వాలని, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, ప్రభుత్వ సంక్షేమపథకాలు వర్తింపజేయాలని, రిటైర్‌మెంట్‌బెనిఫిట్ 5లక్షలరూపాయలకు పెంచాలని, అంగన్‌వాడీ కార్యకర్త, సహాయకురాలు ఎవరైనా మరణిస్తే ఆ కుటుంబంలో ఒకరికి ఉద్యోగ అవకాశం కల్పించాలని, యాప్‌లబెడద తొలగించి ఒకే యాప్ అమలు చేయాలని తదితర డిమాండ్లతో వారు దీర్ఘకాలిక ఉద్యమం సాగించారు.

**అమలుకాని వైసీపీ హామీలు :** చర్చలద్వారా అప్పటి వైసిపి ప్రభుత్వం కొన్ని హామీలివ్వగా జివోలిచ్చామన్నారే తప్ప అమలుకు నోచుకోలేదు. గ్రాట్యుటి ఇస్తామని, రిటైర్‌మెంట్ బెనిఫిట్ కార్యకర్తలకు 50వేలనుండి 1.2లక్షలకు పెంచుతామని, సహాయకులకు 40వేల నుండి 60వేలకు పెంచుతామని, రిటైర్‌మెంట్ వయసు 60నుండి 62సంవత్సరాలకు పెంచుతామని టిఏ,డిఏలు చెల్లిస్తామని హామీలిచ్చి ఆమేరకు జివోలిస్తున్నామని ప్రకటించారు. కనీసవేతనం, వేతనాల పెంపు విషయమై మాత్రం ఎలాంటి హామీ ఇవ్వలేదు. అయితో వారు ఈ ఉద్యమం అనంతరం 5నెలలు అధికారంలో ఉన్నా ఇచ్చిన హామీలను అమలుచేయకుండా నిర్లక్ష్యం చేశారని వారంతా వాపోతున్నారు.




అంగన్‌వాడీకేంద్రభవనం

**టీడీపీ హామీలపై ఎదురుచూపులు :** నాటి సమ్మె సందర్భంగా మద్ధతిచ్చిన తెలుగుదేశం అధినేతలు చంద్రబాబునాయుడు, నారాలోకేష్ తదితరులు అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకులను వైసిపి ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం అత్యంత విచారకరమని పేర్కొన్నారు. తాము అధికారంలోకి వస్తే అంగన్‌వాడీలకు న్యాయం చేస్తామని, వారి న్యాయమైన కోర్కెలను పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామని హామీలిచ్చారు. నాలుగురోజుల క్రితం మహిళా, శిశుసంక్షేమశాఖా మంత్రి గుమ్మడి సంధ్యారాణి మాట్లాడుతూ అంగన్‌వాడీలకు న్యాయం చేస్తామన్నారు. అయితే ఏమేరకు న్యాయం చేస్తారు. ఏ కోర్కెలను ఆమోదిస్తారో స్పష్టం చేయలేదు. అయినా తెలుగుదేశం పాలకులపై నమ్మకం ఉందని, తమకు తప్పకుండా న్యాయం చేస్తారంటూ అంగన్‌వాడీలు పేర్కొంటూ ప్రభుత్వ నిర్ణయాలకోసం ఎంతో ఆశతో ఎదురు చూస్తున్నారు. మరి అంగన్‌వాడీలకు ఎలాంటి ప్రయోజనాలను ప్రభుత్వం కల్పిస్తుందో చూడాల్సి ఉంది.

# వెంకటాచలం వద్ద రైల్వే అండర్ బ్రిడ్జి ఎప్పటిలోగా పూర్తి చేస్తారు?

## పార్లమెంటులో ప్రశ్నించిన తిరుపతి ఎంపీ డాక్టర్ మద్దిల గురుమూర్తి



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** పార్లమెంటు శీతాకాల సమావేశాలలో భాగంగా తిరుపతి ఎంపీ డాక్టర్ మద్దిల గురుమూర్తి తిరుపతి పార్లమెంట్ పరిధి నెల్లూరు జిల్లా వద్ద వెంకటాచలం వద్ద రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మించడానికి ప్రభుత్వానికి ప్రతిపాదనలు వచ్చాయా? అలా అయితే అండర్ బ్రిడ్జిని ఎప్పటిలోగా పూర్తి చేయనున్నారని ప్రశ్నించారు. ఈ ప్రశ్నకు సమాధానంగా కేంద్ర రైల్వే శాఖా మంత్రి అశ్విని వైష్ణవ్ సమాధానమిస్తూ.. నెల్లూరు జిల్లా వెంకటాచలం సమీపంలో కిలో మీటరు 155/12-14 కిమీ వద్ద లెవెల్ క్రాసింగ్ 106కి బదులుగా రోడ్ అండర్ బ్రిడ్జి ఏర్పాటుకు సంబంధించి విజయవాడ నుండి గూడూరు స్టేషన్ వరకు 3వ లైన్ నిర్మాణం ప్రాజెక్ట్‌లో భాగంగా రోడ్ అండర్ బ్రిడ్జి మంజూరు చేయబడిందని తెలియజేశారు. అలాగే అదనంగా వెంకటాచలం యార్డు వద్ద లెవెల్ క్రాసింగ్ నెం.107కి బదులుగా రూ.50 కోట్లతో రోడ్డు ఓవర్ బ్రిడ్జి కూడా మంజూరు చేయబడిందని తెలియజేశారు. తిరుపతి ఎంపీ గురుమూర్తి గతంలో కూడా ఈ సమస్య గూర్చి పలు మార్లు కేంద్ర రైల్వే శాఖా మంత్రిదృష్టికి తీసుకెళ్లారు. అయితే నిర్మాణ పనులు ప్రారంభించేందుకు లెవెల్ క్రాసింగ్ మూసివేయవలసి ఉంటుందని ఇందుకోసం రాష్ట్ర ప్రభుత్వ సహకారం అవసరమని అన్నారు. అప్రోచ్ అలైన్‌మెంట్ ఫిక్సింగ్, డ్రాయింగ్ ఆమోదం, భూ సేకరణ, ఆక్రమణ తొలగింపు, వంటి వివిధ అంశాలపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించడంపై నిర్మాణ పనులు ప్రారంభించడం, పూర్తి చేయడం, ఆధారపడి ఉంటుందని ఈ ప్రశ్నకు సమాధానంగా తెలియజేశారు.

### ఇంజన్ విఫలమై తొమ్మిది మందితో

# సముద్రంలో నిలిచిపోయిన బోటు




- యుద్ధప్రాతిపదికన చర్యలకు ఉపక్రమించిన విపత్తుల నిర్వహణ శాఖ
- సంయుక్త కృషితో 9 మంది ప్రాణాలు కాపాడిన ఆపద సహాయక బృందాలు
- రెవిన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్‌పి సిసోడియా

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** ఇంజన్ విఫలమై తిరుపతికి 35 కిలోమీటర్ల దూరంలో కృష్ణ పట్నం పోర్టుకు సమీఫంలో నిలిచిపోయిన బోటును సురక్షితంగా వెనక్కు తీసుకురాగలిగామని రెవిన్యూ (భూ పరిపాలన, విపత్తుల నిర్వహణ, స్టాంపులు రిజిస్ట్రేషన్లు, సర్వే సెటిల్ మెంట్) శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్‌పి సిసోడియా తెలిపారు. ఈ ఉదయం నుండి యుద్ద ప్రాతిపదికన చేపట్టిన చర్యలు సత్ ఫలితాలను ఇచ్చాయన్నారు. బోటులో చిక్కుకుపోయిన 9 మంది మత్స్య కారులను కాపాడి బోటును సురక్షితంగా ఒడ్డుకు చేర్చారని సిసోడియా వివరించారు. బుధవారం ఉదయం బోటు సముద్రంలో నిలిచిపోయిన విషయం కోస్ట్ గార్డ్, కృష్ణపట్నం ఓడరేవు అధికారులకు చేరగా వెంటనే అప్రమత్తమైన విపత్తుల నిర్వహణ శాఖ తదనుగుణ చర్యలకు ఉపక్రమించింది. ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్‌పి సిసోడియా వెంటనే రంగంలోకి దిగి తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్, కృష్ణపట్నం మెరైన్ హెడ్ కెప్టెన్ రజత్‌తో మట్లాడారు. చిక్కుకుపోయిన మత్స్యకారులను రక్షించేందుకు, ఓడరేవు ప్రాంతం నుండి లోపలకు వెళ్లేందుకు డీజీ షిప్పింగ్ అనుమతి ఆవశ్యకతను జిల్లా కలెక్టర్, సిసోడియాకు వివరించారు. డిజి షిప్పింగ్‌తో మాట్లాడిన సిసోడియా అవసరమైన అనుమతులు మంజూరు చేసేలా చర్యలు తీసుకున్నారు. తుఫాను కారణంగా వాతావరణం ఇబ్బందికరంగా ఉన్నప్పటికీ ఎంతో శ్రమ కోర్చిన అధికారులు, సిబ్బంది ఎట్టకేలకు విజయవంతంగా తాడును పడవతో అనుసంధానించి ఒడ్డుకు చేర్చగలిగారు. సచివాలయం నుండి విపత్తుల నిర్వహణ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, అటు జిల్లా కలెక్టర్ సంయిక్త కృషి ఫలితంగా 9 మంది ప్రాణాలను కాపాడగలిగతారు.

# గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి చేయాలి

- రైతులకు ఎరువులను సకాలంలో అందించాలి
- మండల అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష
- ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు



**కందుకూరు, మేజర్‌న్యూస్ :** కందుకూరు ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం పంచాయతీ కార్యదర్శులు, గ్రామీణ నీటిపారుదల శాఖ, విద్యుత్ శాఖ, వ్యవసాయ శాఖ అధికారులతో కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భం గా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గ్రామాల్లో మౌలిక వసతులైన రోడ్లు, కాలువలు, త్రాగు నీటికి ఎటు వంటి ఇబ్బంది లేకుండా చూడాలని పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. ముందుగా మండ ల, పంచాయతీలో గల నిధుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. పంచాయతీలో మౌలిక వసతుల కల్పనలో భాగంగా నూతన రోడ్లు, కాలువలు, స్మశాన వాటికల అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. వ్యవసాయ అధికారులకు రైతులకు సకాలంలో ఎరువులు అందించాలని ఎమ్మార్పీ ధరకు మాత్రమే వ్యాపారస్తులు ఎరువులను రైతులకు విక్రయించేలా చూడాలని సూచించారు. గత ప్రభుత్వం పంచాయతీరాజ్ వ్యవస్థను పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని ప్రజలు ఎంతో నమ్మకంతో కూటమి ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకువచ్చారని ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్‌కళ్యాణ్, యువ నాయకులు లోకేష్ రాష్ట్రంలోని అన్ని పంచాయతీల మౌలిక వసతులు కల్పన కోసం కృషి చేస్తున్నారని కేంద్ర ప్రభుత్వం సహకారంతో రాష్ట్రాన్ని ప్రగతి పదంలో నడిపించడానికి చంద్రబాబు శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నారని తెలిపారు. వచ్చిన ఆరు నెలల్లోనే కూటమి ప్రభుత్వం 1400కోట్ల రూపాయలను పంచాయతీకి ఖాతాలకు జమ చేసిందని తెలిపారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం ద్వారా నియోజకవర్గంలో 15కోట్ల రూపాయల నూతన సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టడం జరిగిందని అదేవిధంగా కందుకూరు నియోజకవర్గాన్ని గుంతల రహిత రోడ్ల నియోజకవర్గంగా చేసేందుకు కృషి చేస్తున్నానని తెలిపారు. అధికారులు, నాయకులు సమన్వయంతో పంచాయతీలను అభివృద్ధి పథంలో నడిపేందుకు కృషి చేయాలని ఎమ్మెల్యే సూచించారు. కార్యాలయానికి విచ్చేసిన ఎమ్మెల్యేకి ఎంపీపీ ఇంటూరి సుశీల ఎంపీడీవో రత్న జ్యోతి, అధికారులు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని గ్రామాల పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నల్లపరెడ్డిని కలిసిన మున్సిపల్ వైస్ చైర్మన్



**బుచ్చిరెడ్డిపాలెం, మేజర్‌న్యూస్ :** వైయస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధిగా నియమితులైన మాజీ ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డిని నెల్లూరులోని వారి నివాసంలో బుచ్చి నగర పంచాయతీ మాజీ వైస్ చైర్మన్, 5వ వార్డు కౌన్సిలర్ షేక్ షాహుల్ మర్యాద పూర్వకంగా కలసి పూల మొక్కని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం బుచ్చి మండలంలోని వైఎస్‌ఆర్సిపి నాయకులు కార్యకర్తలు గురించి అడిగి తెలుసుకున్నారు. రాబోయే రోజులలో పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని వారు అన్నారు.

## టిడ్కో స్థలాలు ఆక్రమిస్తే కఠిన చర్యలు



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు వేంకటేశ్వరపురం ఫేజ్ 1 టిడ్కో కాలనీలో ఖాళీ స్థలాలను ఆక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఏపీ టిడ్కో చైర్మన్ వేములపాటి అజయ్‌కుమార్ హెచ్చరించారు. టిడ్కో కాలనీ సమీపంలో ఖాళీ స్థలములను ఆక్రమించి వివిధ మతములుకు చెందిన ప్రార్థనా స్థలములను అనుమతి లేకుండా నిర్మాణములు చేపట్టిన విషయమై వార్తా పత్రికల్లో వచ్చిన వార్తలపై ఆయన స్పందించారు. రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణ ఆదేశాల మేరకు మున్సిపల్ అధికారులతో మాట్లాడి తక్షణమే ఆక్రమణలను తొలగించారు. ముమ్మందు ఎవరైనా ఈ విధంగా ఆక్రమణలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

## రూరల్ ఎమ్మెల్యేని కలిసిన నుడా చైర్మన్



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డిని నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి బుధవారం ఉదయం మర్యాదపూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యే కార్యాలయానికి వెళ్లి.. శాలువా కప్పి ఆయన్ని సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన ఆప్యాయంగా పలకరించారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గం లోని పార్కుల అభివృద్ధి, ఎన్‌టీఆర్ నెక్లెస్ రోడ్డులో చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలపై వారిద్దరూ చర్చించారు. మంత్రి నారాయణ సహకారంతో రూరల్ నియోజకవర్గంలో అభివృద్ధి పనులకు నుడా నుంచి పూర్తి సహకారం అందిస్తానని కోటంరెడ్డి తెలిపారు. అనంతరం తాజా రాజకీయ పరిణామాలపై కాసేపు చర్చించారు.

## మేయర్‌ను కలిసిన రెవెన్యూ విభాగం



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరపాలక సంస్థ మేయర్ స్రవంతి జయవర్ధన్‌ను నూతనంగా రెవెన్యూ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన హెచ్. ఇనాయతుల్లా, రెవెన్యూ ఇన్స్‌ఫెక్టర్‌లు బాధ్యతలు చేపట్టిన ఆర్.వంశీనాథ్ రెడ్డి, టీ. కార్తీక్ రెడ్డి, బి.సందీప్, టి.శరత్ బాబు, ఎస్.శ్రావణ్ కుమార్‌లు మేయర్ ఛాంబర్ నందు బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. నూతన బాధ్యతలు స్వీకరించిన అధికారులకు మేయర్ అభినందనలు తెలియజేశారు.